రాష్ట్రం

# ఇతర రాష్ట్రాలకు ఆదర్శం

## విద్యార్థుల కోసం మినరల్ వాటర్ ప్లాంట్

### మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



ఆధునిక వంటపాత్రను పరిశీలిస్తున్న మంత్రి ఆనం, కలెక్టర్; ఎమ్మెల్యే

కలెక్టరేట్ (నెల్లూరు), మేజర్‌న్యూస్ : దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా మనరాష్ట్రంలో 10వ తరగతి వరకూ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలుచేస్తూ ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా మారామని రాష్ట్ర సమాచార శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం నెల్లూరులోని ఇస్కాన్‌సిటీలో ప్రభుత్వ ఆర్థిక

మిగతా 6లో

ఎరువుల అకమ రవాణాను

రాష్ట్రం...

సహకారంతో ఇస్కాన్ ఫుడ్ రిలీఫ్ ఫౌండేషన్ సంస్థ ఏర్పాటు చేసిన అధునాతన వంటశాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో 7వ తరగతి వరకు ఉన్న విద్యార్థులకు మాత్రమే ఉన్న ఈ పథకాన్ని ముఖ్యమంత్రి చొరవ తీసుకుని 10వ తరగతి వరకూ విస్తరించారని తెలిపారు. ఈ పథకం గ్రామీణ విద్యార్థుల పాలిట వరంగా ఆయన అభివర్ణించారు. నగరంతోపాటు శివారు ప్రాంతాల్లోని 41 హైస్కూళ్ల విద్యార్థులకు ఇక్కడ నుంచి మధ్యాహ్న భోజనం పంపించడం జరుగుతుందన్నారు. పరిశుభ్ర, రుచికరమైన భోజనం అందించడంతో పాటు మినరల్ వాటర్‌ను కూడా అందించేందుకు ప్రయత్నిస్తున్నామనీ, ఇందులో భాగంగా వివిధ కంపెనీల భాగస్వామ్యంతో పొదలకూరులో వాటర్ ప్లాంట్ నెలకొల్పుతున్నట్లు తెలిపారు. అదే విధంగా నగరంలోని పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా ప్లేట్లు, గ్లాసులు ఇచ్చేందుకు స్థానిక ఎమ్మెల్యే ద్వారా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ కె.రాంగోపాల్ మాట్లాడుతూ జిల్లాలో అక్టోబర్ 13వ తేదీ నుంచి 360 ఉన్నత పాఠశాలల్లో ఈ పథకాన్ని అమలుచేస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం ఒక్కో విద్యార్థిపైన 150గ్రాముల బియ్యం, మూడు రూపాయలు వెచ్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా నగర పరిధిలోని 41 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందచేయడం జరుగుతుందన్నారు. నెల్లూరు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి మాట్లాడుతూ 45వేల మంది విద్యార్థులకు ఉచితంగా పళ్లాలు, గ్లాసులు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇస్కాన్ సంస్థ అధ్యక్షులు సుఖదేవ్‌స్వామి మాట్లాడుతూ భక్తులు ఆకలిమంటలో ప్రార్థనలు చేయలేరనీ, ఆధ్యాత్మికం, భౌతికం, భావనలతో కార్యక్రమాలను కలబోసి ఈ మధ్యాహ్న భోజన పథకాన్ని రూపొందించామని తెలిపారు.



ఇస్కాన్ సిటీలో వంటశాలను ప్రారంభిస్తున్న మంత్రి ఆనం, పక్కన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే వివేకా

ఈ కార్యక్రమంలో డిఇఓ జలీల్‌భాష, ఆర్డీవో వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ప్రణాళికాబోర్డ్ సభ్యులు ఆనం జయకుమార్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.